
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌ను ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆత్మకూరు నియోజకరవ్గంలో పలు రెవెన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**చేజర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఉలవపల్లి పెన్నానది పరివాహన నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సంగం సర్కిల్ ఇనస్పెక్టర్ వేమారెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఎస్ఐ ప్రబాకర్‌తో కలిసి చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఉలవపల్లి వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఎస్ఐ ప్రబాకర్‌రెడ్డి వారి సిబ్బందితో కలిసి కాపుకాసి పట్టుకున్నట్లు తెలిపారు.సంగం సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా ఎక్కడైనా జరిగితే సహించేదిలేదని,అక్రమ ఇసుక రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జి చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సిటీ నాయకులు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. 9వ డివిజన్ వైసిపి నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వైసిపి నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వైసిపి నాయకులపై దాడులు జరుగుతున్నాయని వీటిని ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాడేందుకు మేమంతా సిద్ధమని ఆయనకు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీతో కలిసి పయనిస్తామని సిటి ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియావైద్యశాలను గురువారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఆహార విషయాలపై ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించి దూర ప్రాంత ప్రజలకు పగటి పూట వైద్యం అందే విధంగా చూడాలని వైద్యుని సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి వైద్యులు, సిబ్బంది ఎంత మంది ఉండాలి ఎంత మంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది కొరత ఉన్నట్లయితే పై అధికారులతో మాట్లాడి వారి నియామకానికి కృషి చేస్తానని తెలిపారు. పేదల వైద్య విషయంలో రాజీ పడవద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతలకి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన బొగ్గవరపు నరసింహులు ఆసుపత్రిలోని వైద్య పరికరాల కొనుగోలుకు రూ. 2లక్షలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో పేదలకు అందించే వైద్యం విషయంలో వ్యాపారస్తులు ప్రముఖులు, ముందుకువచ్చి ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, మధిర మధు, మురారిశెట్టి సుధీర్; ఆసుపత్రి సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఒకపక్క ఒరిగిన విద్యుత్ స్తంభం



**ఉలవపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఉలవపాడు గ్రామంలో విద్యుత్ స్తంబం ఒక వైపుగా పూర్తిగా ఒరిగిపోయి ఓ వీధి ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ఉలవపాడులోని వడ్డెరపాలెంలోని రైస్ మిల్ వెనుక బజారున ఓ విద్యుత్ స్త:బం ఒక వైపుకు పూర్తిగా ఒరిగిపోతుం డటంతో ఆ వీధి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. స్తంభం ఒరిగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, ఆ వీధి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్తంభం ఒరిగిపోవడం వల్ల విద్యుత్ వైర్లు క్రిందకి వేలాడుతూ ఉండటంతో వీధి ప్రజల్లో ఆందోళన మరింత ఎక్కువైంది. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులకు, సిబ్బందికి పలు మార్లు విన్నవించిన వారు పట్టించుకోవడం లేదని ఆ వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## డ్రెయిన్ పనులకు స్థల పరిశీలన



**కోవూరు, అక్టోబర్10 ప్రభాత వార్త :** కోవూరు మం డలం ఇనమడుగు గ్రామంలో చేపట్టనున్న సైడ్ కాలువలకు సంబంధించి స్థల పరిశీలన కార్యక్రమాన్ని గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివా సులు చేపట్టారు. ఏ ప్రాంతం లో అయితే ఈ సైడ్ కాలువ కట్టేందుకు అనువుగా ఉంటుందో ఆయా ప్రాంతాల్లోని స్థలాలను నిశిత పరిశీలన చేపట్టారు. చేపట్టే ఈ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణచైతన్యకు సూచించారు.

## ఉచిత ఇసుక బూటకమేనా..? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాకాని




**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎన్నికల ముందు ఉచిత ఇసుక అందిస్తామని హామీ ఇచ్చి, అసలు ఇసుకే లభ్యం కాకుండా చేయడం అన్యాయమని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక లభ్యం కాకపోవడంతో వినియోగదారులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న అన్నారు. గురువారం నెల్లూరు నగరం, కరెంట్ ఆఫీసర్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో పేరుకే ఉచిత ఇసుక తప్ప, రేట్లు గతంలో కన్న మూడింతలు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ రేషన్ బియ్యం కెజీ రూ.1 కే అందుతున్నా, నెల్లూరు జిల్లాలో ఇసుక మాత్రం కేజీ రూ. 2 రూపాయిలు పలుకుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇసుక దోపిడి అంటూ చంద్రబాబు విష ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక హామీని విశ్వనించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు, ఇసుక రేటు మూడు రేట్లు పెరగడంతో తెలుగు తమ్ముళ్ల దోపిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇసుక డ్రెడ్జింగ్ విధానమంటూ, పెన్నా నదిలో ఇసుక కొల్లగొట్టడంతో, మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజికు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఇసుక బుకింగ్ చేసుకున్న తెలుగుదేశం నాయకులు బ్లాక్‌లో అమ్ముకుంటూ, వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావంగా చేపట్టిన ఉచిత ఇసుక నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులకు పాల్గొన్నారు.

## మహమ్మదాపురం గ్రామంలోని బిసి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్







**పొదలకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో దొడ్ల శంకరమ్మ బిసి బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ గురువారం సందర్శించారు. 2.50 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మితమౌతున్న బాలుర వసతి గృహానికి సంబంధించి దొడ్ల కుటుంబానికి చెందిన శేషారెడ్డి కలెక్టర్‌కు వివరాలను తెలియజేశారు. మరో రెండు నెలల్లో భవన నిర్మాణం పూర్తి అవుతుందని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేలా అత్యాధునికంగా అన్ని వసతులతో నిర్మిస్తున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం పొదలకూరు మండలం సూరయ్యపాల్యెంలో ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తనిఖీ చేసి రీచ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదలకూరు పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిఐ వి. వెంకటేశ్వరరావును మద్యం దరఖాస్తు వివరాలు గురించి ఆరా తీసి పలు సూచనలు చేసారు. కలెక్టర్ వెంట పొదలకూరు తహశీల్దార్ శివకృష్ణ, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి ధరకే నిత్యావసర సరుకులను ప్రజలకు అందించేలా చర్యలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వినియోగదారులపై భారం పడకుండా అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి ఉత్పత్తి ధరకే నిత్యావసర సరుకులను ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశం మందిరంలో జిల్లా స్థాయి ధరల స్థిరీకరణ కమిటీ సమావేశం జేసి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, ఎర్రగడ్డలు, టమోటాల ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని హోల్ సేల్, రిటైల్ వర్తకులతో మాట్లాడి ఇన్వాయిస్ ధరకే పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ కొనుగోలు చేసి ఎటువంటి ఆదాయం లేకుండా ఉత్పత్తి ధరకే ప్రజలకు అందేలా చూడాలన్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక దుకాణాల్లో పామాయిల్, సన్ ఫ్లవర్ అయిల్‌తో పాటు ఉల్లిపాయలు, కందిపప్పు, మినపప్పు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ధరల పెరుగుదల సందర్భంగా వ్యాపారులు వినియోగదారులను మోసం చేయకుండా ఖచ్చితమైన తూకం అందించేలా తూనికల కొలతల శాఖల అధికారులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. హోల్ సేల్, రిటైల్ ట్రేడర్లు కూడా ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరమణ, మార్కెటింగ్ ఏడి అనిత, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాగ్, సివిల్ సప్లయిస్ డిఎం లక్ష్మి నరసింహారావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు,అకో బరు8 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నగరంలోనిస్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారు గురువారం శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మూలవర ్లకు కుంకుమతో, నిమ్మకాయలతో ప్రత్యేక అలంకారాలు చేపట్టారు. ఉభయకర్తలుగా కోలపర్తి సుబ్రహణ్యం, సీతాలక్ష్మీ దంపతులు,అనుమాలశెట్టి కిషోర్,వాణి దంపతులు,ఎన్ మాలకొండయ్య, రజని ప్రియదంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పూజలు నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వరతరంగిణి బృందం ఆధ ్వర్యంలో సంగీతగానం ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి ఛైర్మన్ కోట గురుబ్రహ ్మం, గౌరవాధ్యక్షులు కొండా ప్రవీన్ శంకర్, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు శేగు షణ్ముకరావులు మాట్లాడుతు భక్తులకు ఎటువంటి అసౌకార్యలు జరుగకుండా అన్నీ ఏర్పాట్లుచేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదుర్గాదేవి అలంకారం, కుంభం పోయటం కార్యక్రమాలను నిర్వహించామని, శుక్రవారం రోజు మహర్నవమి సందర్భంగా కన్యపూజ, అమ్మవారికి గజలక్ష్మీ అలంకారం చేయనున్నామన్నారు. భక్తులు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాదికారి జనార్దన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సహాయకార్యదర్శి మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపి ఆంజనేయులు, ఉత్సవ కమిటీ సభ్యులు సోమిశెట్టి నాగేశ్వరరావు, బైసాని పార్దసారది, పుసుమర్తి సురేష్ కుమార్, టంగుటూరు సుబ్బరాయుడు, లక్ష్మీరావు, విజయలక్ష్మీ, రాధ, శ్రీకళ, నూతి రాజశేఖర్, బాలచెన్నయ్య, సోములు,నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోనలో విజయలక్ష్మీ దేవి గా ఆదిలక్ష్మి అమ్మవారు



**పెంచలకోన(రాపూరు),అక్టోబరు10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం దుర్గాష్టమి సందర్బంగాఆదిలక్ష్మీ అమ్మవారికి విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్ర సమర్పణ,పుష్పాలంకరణ నిర్వహించారు.ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు,పెరుగు, తేనే.నెయ్యి,పంచదాలతో పాటు,పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.తదుపరి అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయలక్ష్మీ అలంకారం లోని ఆధిలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి,వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి,ఆలయ వేదపండితులు పాల్గోన్నారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా తానంచర్ల గ్రామానికి చెందిన దివంగత రాపూరు మాజీ యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కుటుంబసభ్యులైన డాక్టర్ చెన్ను కృష్ణకిశోర్ రెడ్డి, డాక్టర్ శిల్పా ఛైతన్య, చెన్ను అశోక్ కుమార్ రెడ్డి,మాళవిక,చెన్ను బాస్కర రెడ్డి,వెంకటరత్నమ్మ, దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత,లింగంగుంట గ్రామానికిచెందిన జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, సంపూర్ణమ్మ దంపతులు,కడపకు చెందిన కొండ్రెడ్డి వెంకట సుబ్బా రెడ్డిలు వ్యవహరించారు.

## మహాదుర్గాదేవికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రం మహాలక్ష్మమ్మ గుడి సెంటర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు దుర్గాదేవికి ఉదయం నుండి పూజలు నిర్వహించారు. రాత్రి అర్చనలు, అభిషేకం, అలంకరణ చేయడంతో భక్తులకు అమ్మవారు మహా దుర్గా దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దశమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు అలపించారు. భక్తులకు అన్న ప్రసాదాలను కమిటీ సభ్యులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మడపర్తి రవీంద్ర, జ్యోతి తలారి సుబ్బారావు, శారద, విజయదశమి కమిటీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, శ్రీనివాస్ శర్మ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షంతో రైతుల హర్షం



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రాత్రి నుండి చిరుజల్లుల వర్షం రావడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఇక రైతులు పంటలకు ముందంజగా నారుమల్లు సిద్ధం చేసినందుకు జోరందుకున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ కార్యాలయాలు మరమ్మతులకు గురి కావడంతో అధికారులకు, ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఈ సమస్య కొన్ని ఏళ్ల నుండి కనిపిస్తుంది.

## దత్తసాయికి విశేష పూజలు



**విడవలూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** విడవలూరు గ్రామంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయినాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, తైలాభిషేకం, కుంకుమార్చనలు చేశారు. భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు ఏర్పాటు చేశారు. రాత్రి పూల అలంకరణ పూజలు చేశారు. దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా ఆలయ కమిటీ వ్యవహరించారు.

## అంకమ్మతల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకిసేవ



**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పట్టణ గ్రామ దేవత ఆదిపరాశక్తి అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవీ నవరాత్రి పుత్సవాల ఆలయ ఈవో కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఎనిమిదో రోజు గురువారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారికి అష్టోత్తరం కుంకమ పూజ నిర్వహించారు. ఉభయ దాతలు తీగల మధుసూదన శివరామకృష్ణ ధర్మపత్ని గంగా భవనాఇ, సోడా నారాయణ ధర్మపత్ని లక్ష్మీ కుమారి, చల్లా వెంకట జాలయ్య ధర్మపత్ని సుభాషిణి, సూరం రామిరెడ్డి ధర్మపత్ని ఈశ్వరి, పాలెపు రమేష్ ధర్మపత్ని అనూష అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళవాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజ నాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజపాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. నవరాత్రులు కావడంతో అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మ వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దసరాకు సర్వంసిద్దం



**మనుబోలు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దసరా పండుగ నిర్వహించేందుకు గ్రామీణ ప్రాంత ప్రజలు సిద్దమయ్యారు. ఏడాదికి ఓ సారి వచ్చే విజయదశమికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వినాయక చవితి తరువాత దసరాకు పల్లెల్లో ఎక్కడాలేని ప్రాధాన్యత ఉంది. ఈ ప్రయత్నంలో శనివారం విజయదశమి జరుపుకునేందుకు అన్ని రంగాల ప్రజలు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. విజయదశమి అంటే ఆయుధాల పూజ చేయడం ఆనాదిగా వస్తుంది. ఇందుకోసం మోటారు సైకిళ్లు, కార్లు, లారీలు, బస్సులు పూజలు చేయడం, గుమ్మడి కాయలు కొట్టడం, పట్టణ పల్లెల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. శుక్రవారం మహర్నవమి జరుపుకోగా శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు విజయదశమి గడియలు ఉంటాయని, పూజారి ఫణీంద్రస్వామి తెలిపారు. ఒకప్పుడు రూ.20నుంచి రూ.30లు ఉండే గుమ్మడికాయ ఇప్పుడు వంద రూపాయలు దాటిపోయింది. విజయదశమి అంటే గుమ్మడికాయకు ఎక్కడా లేని ప్రాధాన్యత ఉంది. వాహనాలు, దుకాణాల ముందు విజయదశమి రోజు పూజలు ముగించి గుమ్మడికాయను దిష్టితీసి కొడతారు. దీంతో గుమ్మడికాయలకు ఎక్కడా లేని డిమాండ్ పెరుగుతుంది. గుమ్మడి కాయల డిమాండ్‌ను రైతులు వ్యాపారంగా మార్చుకుంటున్నారు. ఈ ప్రయత్నంలో మూడు నెలల పాటు గుమ్మడి కాయలను సాగు చేస్తారు. వెందోడు, జయంపు గ్రామాల్లో గుమ్మడికాయలను రైతులు సాగు చేస్తారు. వీటిని నెల్లూరు జిల్లా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి భాగా సొమ్ము చేసుకుంటారు. ప్రతి దుకాణ దారుడు ప్రతి వ్యాపారస్తుడు ప్రతి వాహనదారుడు గుమ్మడి కాయలను విజయదశమి రోజు కొట్టడం పరిపాటి ఈ ప్రయత్నంలో గుమ్మడికాయలు సాగు చేసే వారి నుండి వ్యాపారస్తుల వరకు గుమ్మడికాయ లాభాలను పండిస్తుంది. అదే సమయంలో దసరా పురస్కరించుకుని దసరా మామూళ్లు దండుకునే వాళ్ళు ఎక్కువైపోయారు. దసరా మామూళ్లు దండటం ఈనాడు కాదు. దసరా రోజు ఎట్టి పరిస్థితుల్లో మామూళ్లు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. దసరా కోసం పల్లెలు, పట్టణాలు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే దసరాను పురస్కరించుకుని శరన్నవరాత్రి ఉత్సవాలతో పల్లెలు, పట్టణాలు సందడిగా దసరాను జరుపుకుంటున్నారు.

## శ్రీ దుర్గాదేవి గా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి

**రాపూరు, అక్టోబరు10ప్రబాతవార్త :** అర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దుర్గాష్టమి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ దుర్గా దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేధన సమర్పణ చేశారు. సాయత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి దుర్గాదేవి అలంకారంనిర్వహించారు. వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం, భజనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. మద్యాహ్నంఆలయం వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో అంకాళ పరమేశ్వరీ



**వేపినాపి(రాపూరు), అక్టోబరు10ప్రభాతవార్త:** భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా గురువారం అమ్మవారికి దుర్గాష్టమి సందర్భంగాదుర్గా దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, పూలాంగి సేవ నిర్వహించారు. పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీదుర్గా దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని దుర్గా దేవి గా వున్న అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావుశ్రీనివాసరావు, ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది
## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ప్రపంచం మెచ్చిన వ్యాపారదిగ్గజం రతన్ టాటా లాంటి ఒక గొప్ప వ్యక్తిని మన దేశం కోల్పోయిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడారు. ఎన్నటికీ చెరగని తన ఇంటి పేరును మాత్రం ఈ దేశానికి వదిలేసి ఆయన తనువు చాలించారన్నారు. లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి కొన్ని లక్షల కోట్ల మంది జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు రతన్‌టాటా అని కొనియాడారు. ఆయన ఏ వ్యాపారం చేసినా సమాజ హితం కోసం, విలువలతో కూడిన వ్యాపారం చేశారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడ్డారన్నారు. వంట గదిలో వాడే వస్తువు నుండి విమానాలు తయారీ దాక తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి నిస్వార్ధంగా వ్యాపారం చేసిన రతన్ టాటా మరణం ఈ దేశానికి తీరని లోటు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు.

## వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి



**గుడ్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లూరు రైతు సేవా కేంద్రం నందు జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యు.గీతా కుమారి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి.విజయ్ కుమార్‌నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రబీ సీజన్‌కు అనువైన వరి వంగడాల గురించి మాట్లాడుతూ బీపీటీ- 5204 సాగుచేయదలచిన రైతులు అక్టోబర్ 20 లోపల నార్లు పోసుకోవాలి, 120 నుండి 125 రోజుల పంట కాలపరిమితి గల ఎన్ఎల్ఆర్ 34449, ఎన్ఎల్ఆర్ 3354 వంటి వరి వంగడాల సాగుకు నవంబర్ మొదటి వారంలో నార్లు పోసుకోవాలన్నారు. తెలంగాణ సోనా ఎన్ఆర్ఆర్ 15048, కేఎన్ఎం -1638 మరియు కేఎన్ఎం 744 వంటి రకాల సాగుకు నవంబర్ 15కు పైన నార్లు పోసుకోవాలని, చేసిన యెడల సకాలంలో నీటి ఎద్దడి కాకుండా దిగుబడిని పొందవచ్చని, వరి, పత్తి పంటలలో విత్తనశుద్ధి యొక్క ప్రాముఖ్యతను, ఎరువుల యాజమాన్యం, చీడ పీడల నివారణ, సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు పొట్లూరు, చిమిడితిపాడు, మోచర్లకు సంబంధించిన వారు వెంకటరావు, స్వర్ణ, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో రాపూరమ్మ తల్లి




**రాపూరు, అక్టోబరు10ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలోబాగంగా అమ్మవారికి ఆరవ రోజైన గురువారం దుర్గాష్టమి సందర్బంగా శ్రీ దుర్గా దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ దుర్గా దేవి అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని శ్రీ దుర్గాదేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా రాపూరు కాపువీధికి చెందిన వెలుగోటి సుచరిత, కొత్తపేటకు చెందిన రేణుకాలు వ్యవహరించారు.

## దేవరవేమూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సైదాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవర వేమూరు గ్రామ పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన అనుబంధ శాఖలతో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరవేమూరు గ్రామంలో రైతులు వేసిన పంటలను పరిశీలించారు. ఆధునిక వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, తదితర ప్రభుత్వ పథకాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రైతులు, వ్యవసాయ సహాయకులు రాజారావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

















ఫోటోలు : నంద మాల్యాద్రి

## ఈనెల 12 న అంబేద్కర్ బౌద్ధ దమ్మదీక్ష దిన వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ భవనం వద్ద మాల మహానాడు నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. అక్టోబర్ 12 వ తేది నెల్లూరు లోని అభిరామ్ హోటల్లో జరిగే అంబేద్కర్ బౌద్ధ దమ్మ దీక్ష దిన వేడుకలను ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ బౌద్ధ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి బౌద్ధ భిక్షువు సదారక్షిత బంతేజి ముఖ్య అతిధులుగా హాజరై దమ్ము ప్రవచనం చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన జిల్లా ఉపాధ్యాక్షులు బిల్లా మస్తానయ్య,జిల్లా మాలమహా నాడు జిల్లా ఉపాధ్యాక్షులు లాలం పెంచలయ్య, ఆల్ ఇండియా ఎస్సిఎస్టి జనరల్ సెక్రటరీ కాకి శ్రీనివాసులు, బహుజన సేవా సమితి సభ్యులు పి రాఘవయ్య, షేక్ మున్నాభాయ్, భూపతి రఘునాదరావు, యరకల కొండయ్య, యరకల నరసయ్య పాల్గొన్నారు.

## పశువైద్యశాలలో వైద్యులు లేక ఇక్కట్లు



**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు పశు వైద్య కేంద్రంలో గత ఆరు నెలలుగా వైద్యులు లేక పశుపోషకులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ పేర్కొన్నారు. బోగోలులో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ వైద్యశాల పరిధిలోకి వచ్చేబోగోలు,విశ్వనాధరావుపేట, నాగుల వరం, జక్కేపల్లిగూడూరు, ఎబికండ్రిక, ఎస్జివి కండ్రిక తదితర గ్రామ పంచాయతీలలో 2 వేలకు పైబడి మూగ జీవాలు వున్నప్పటికీ వైద్య సదుపాయాలు అందించేందుకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అనేక పాడి పశువులు, అదే విధంగా మూగజీవాలు అనేకరకాల వ్యాధులతో బాధపడుతూ మృత్యువాత పడుతున్నాయని ఆవేదన చెందారు. ముఖ్యంగా పాడిపరిశ్రమ మీద ఆధారపడే రైతులు పాడి పశువులు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి బోగోలు పశు వైద్య కేంద్రంలో వైద్యులను నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ, సచివాలయ సిబ్బందికి సన్మానం



**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలోని 1,2 సచివాలయ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా ఇటీవల బదిలీపై వెళ్లడంతో వారు అందించిన సేవలకు కృతజ్ఞతగా గ్రామ సర్పంచ్ గండూరు మంజుల వారిని ఘనంగా సత్కరించి వారి సేవల్ని ప్రశంసించారు. సన్మానించిన వారిలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషాతో పాటు బిట్ 2 సచివాలయ కార్యదర్శి ఆర్.చైతన్య, సిబ్బంది రమ్య, సునీల్, తేజ, జావీద్‌లు వున్నారు. వీరంతా వేరే పంచాయతీలలో కూడా ఇదే నిబద్ధతతో పనిచేసి ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త గండూరు శ్రీనివాసులతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 12న బిసి ఐక్యత భవన్ ప్రారంభోత్సవం : బిసి నేతలు




**కావలి, అక్టోబరు 10 ప్రభాత వార్త** కావలి పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీలో వున్న బిసి ఐక్యత భవన్‌ను ఈ నెల 12వ తేది ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందని బిసి నేతలు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్‌రావు, గౌరవాధ్యక్షుడు ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12వ తేది బిసి ఐక్యత భవన్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధులుగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, బీద గిరిధర్, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, బిసి సంక్షేమ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు దేవరాల సుబ్రమణ్యం తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ముందుగా ఉదయం 9 గంటలకు కావలి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న మహాత్మా జ్యోతిరావుఫూలే విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి మేళతాళాలతో ర్యాలీగా బిసి ఐక్యత భవన్ దగ్గరకు రావడం జరుగుతుందన్నారు.ఐక్యత భవన్ ప్రారంభోత్సవం జరుగు తుందన్నారు. పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే బిసి సమస్యల పట్ల ఏ సమస్య వున్నా మమ్మల్ని సంప్రదిస్తే వారి తరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా వున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి బిసి నేతలు, బిసి సోదరులు అందరు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బిసి ఐక్యత భవన్ కార్యదర్శి ఆవుల శ్రీనివాసులు, సభ్యులు ఆవులమంద శ్రీనివాసులు, ఆవుల కోదండపాణి, యం.శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యల్ని పరిష్కరిస్తాం డయల్ యువర్ డియంలో ఆర్టీసీ మేనేజర్



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** ప్రయాణికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడారు. గురువారం ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 16 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు, అభ్యర్థనలు తెలిపారన్నారు. వారి కోరికపై అల్లూరు గ్రామంలో బస్సు రాకపోకల సమయాల బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. కొమ్మి హైస్కూలుకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా కొండాపురం బస్సు సమయం మార్చడం జరుగుతుందన్నారు. వేములపాడు బస్సు కృష్ణాపాడు గ్రామంలోకి పొడిగించడం తదితర విషయాలపై వెంటనే చర్యలు తీసుకున్నామన్నారు. పాము రు, చాకలికొండ గ్రామాలకు సర్వీసుల నడిపేందుకు డిపోకు కొత్త బస్సులు రాగానే ప్రయత్నిస్తామన్నారు. డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రయాణికులకు, విద్యార్థులకు డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.

## ఇంటి పన్ను వసూలతో గ్రామ అభివృద్ధి



**విడవలూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మండల కేంద్రం ఎంపిడివో కార్యాలయంలో రెండవ రోజు ఉప సర్పంచులకు, వార్డు నెంబర్లకు శిక్షణ కార్యక్రమం ఎంపిడివో నగేష్ కుమారి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలో ఇంటి పన్నులు వసూళ్ల చేసి గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పరిపరిపాలన, పంచాయితీ ఆస్తులు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాలు, ఆర్థిక నిర్వహణ ఇలా అన్ని విషయాల్లో అందరూ శ్రద్ధ తీసుకుని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ తరగతులు



**సైదాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఉప సర్పంచ్‌లకు, ఇద్దరు వార్డు మెంబర్లకు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెష్‌మెంట్ ట్రైనింగ్‌లో భాగంగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ నిధులు, బాధ్యతలు, గ్రామ సభలు, తాగునీరు, పారిశుధ్యం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లు, వీధి దీపాల నిర్వహణ,పలు సంక్షేమ పథకాలపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, శిక్షకులు జిలాని భాష, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు పొంచివున్నాయి గ్రామాలలో అప్రమత్తంగ వుండండి



**జలదంకి, అక్టోబర్10, ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పొంచి వున్నాయి. గ్రామాలలో కార్యదర్శులు అప్రమత్తంగవుండి నీటి నిల్వలు,మురుగు లేకుండ, పారిశుద్య మెరుగుకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య సూసించారు.జలదంకి మండల సర్వసభ్యసమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో జరిగింది.మండలాధ్యక్షుడు వెంకటరమణయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజారోగ్యం పట్ల తీసుకోవలసిన చర్యలపై వివరించారు. నిర్లక్ష్యానికితావులేకుండ వ్యవహరించాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం,ప్రజారోగ్య తదితరాలగుర్చి ఆయాశాఖల అధికారులు సమావేశంలో వివరించారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పాలవల్లి మాలకొండారెడ్డి,ఎంపిడిఒ బ్రహ్మయ్య,డిప్యూటి తహసిల్‌దార్ జులియాబాయి,అన్ని శాఖల అధికారులు,ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ఆలయాలలో అమ్మవార్ల అలంకారాలు

**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్ర ఉత్సవాల సందర్భంగా గురువారం శ్రీ దుర్గాదేవి అలంకారంతో పాటు పులివాహన సేవ జరిగింది. భక్తులు అలంకారాన్ని దర్శించుకున్నారు. దుర్గాష్టమి పూజలు నిర్వహించారు.

**కావలి బృందావనంలో...**కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం సూర్యప్రభ వాహన ఉత్సవం, చంద్రప్రభ వాహన ఉత్సవాల్ని భక్తులు దర్శించుకుని తరించారు. ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**కావలి విష్ణాలయంలో...** కావలి పట్టణ శ్రీ లక్ష్మీకాంత స్వామి ఆలయం(విష్ణాలయం) ప్రాంగణంలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో గురువారం సంతాన లక్ష్మి అలంకారాన్ని ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రామాచార్యులు చేశారు. భక్తులు అలంకారాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో విశేష అర్చనలు జరిగాయి.

**కావలి కన్యకా పరమేశ్వరి ఆలయంలో...** కావలి పట్టణ కొత్తబజారులో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం వాసవీ మాత అలంకారాన్ని ఆలయ అర్చకులు సుబ్బు స్వామి చేశారు. ఉదయం, రాత్రి భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాద వినియోగం చేశారు. భక్తులు అలంకారాన్ని దర్శించుకుని తరించారు.

## ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి



**కోవూరు,అక్టోబర్10 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని కోవూరు నియోజకవర్గాన్ని క్యాన్సర్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించి వీపీఆర్ ఫౌండేషన్ , సిమ్స్ సహకారంతో ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ రోజ్ బస్సు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని జిల్లా టీబీ , ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యలయ ప్రాంగణంలో జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సేవలను గురువారం ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న పరీక్షలను ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకోవాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అటువంటిది ఉచితంగా చేయించేలా కోవూరు ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం అభినందనీయమని, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి వారి పరిధిలో ఉన్న ప్రజలతో మమేకమై 35 సంవత్సరాలు దాటిన మహిళలకు ఈ స్క్రీనింగ్ టెస్టులపై అవగాహన కల్పించి వారు పరీక్షలు చేయించుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. ప్రాథమిక దశలో ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే దానిని నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, సూపర్‌వైజర్ కృష్ణమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ముత్తుకూరు నుంచి మామిడిపుడి కల్వర్ట్ మరమ్మతులు



**ముత్తుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ముత్తుకూరు నుంచి మామిడిపుడి మీదుగా ఏపి జన్కో ప్రాజెక్టుకు, గ్రామానికి ప్రతినిత్యం వాహనచోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. పంచాయితీ రాజ్ కాలువ పై వున్న కల్వర్ట్ పూర్తిగా మరమ్మత్తుకు గురి కావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మామిడిపుడి టిడిపి నాయకులు మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి సొంత నిధులతో రైతులతో కలిసి తూములు ఏర్పాటు చేసారు. గత వైసిపి పాలనలో కల్వర్ట్ గురించి పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. దీంతో ముత్తుకూరు నుంచి తాళపుడికి వచ్చి తాళపుడి మీదుగా మామిడిపుడికి వచ్చి ఆ మార్గం గుండా పవర్ ప్రాజెక్టు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని లేకుండా నేరుగా ముత్తుకూరు నుంచి మామిడిపుడికి వెళ్లేందుకు కల్వర్టుకు తాత్కాలికంగా మరమ్మతు చేసామని మాచిరెడ్డి తెలిపారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ దృష్టికి తీసుకెళ్లి ఈ కల్వర్ట్‌ను శాశ్వత కల్వర్టుగా మరమ్మతు చేయిస్తానని గ్రామస్తులకు, రైతులకు హామీ ఇచ్చారు. కల్వర్టుకు మరమ్మతు చేయించిన మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డికి రైతులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కావలి రైల్వే ఉద్యోగి నివాసంలో చోరీ

**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి పట్టణ రైల్వే క్వార్టర్స్‌లో నివసిస్తున్న రైల్వే ఉద్యోగి వెంకట రమణ నివాసంలో గుర్తు తెలియని దుండగులు గురువారం తెల్లవారుజామున చోరీకి పాల్పడ్డారు. రైల్వే ఉద్యోగి ఇంటి వరండాలో నిద్రిస్తుండగా దుండగులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఈ ఉద్యోగి బీరువాలో వున్న 72 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి సామాన్లు దుండులు చోరీ చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## డ్రెయిన్ పనులకు స్థల పరిశీలన



**కోవూరు, అక్టోబర్10 ప్రభాత వార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో చేపట్టనున్న సైడ్ కాలువలకు సంబంధించి స్థల పరిశీలన కార్యక్రమాన్ని గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు చేపట్టారు. ఏ ప్రాంతంలో అయితే ఈ సైడ్ కాలువ కట్టేందుకు అనువుగా ఉంటుందో ఆయా ప్రాంతాల్లోని స్థలాలను నిశిత పరిశీలన చేపట్టారు. చేపట్టే ఈ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణచైతన్యకు సూచించారు.

## మిత్ర పురుగులను కాపాడుకోవాలి




**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మేరకే రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడుకుని పర్యావరణాన్ని , భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు తమ ఇష్టానుసారం రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడడం వలన పైరు నందు నేలలోని మిత్ర పురుగులు కూడా చనిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా పశువుల ఎరువును పొలాల్లో కుప్పలుకుప్పలుగా పోసి ఎండలో ఉండడం వలన అందులో ఉండే పోషకాలు ఆవిరి అయిపోతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీలైనంత వరకు సేంద్రియ ఎరువులను దుక్కి చేసే సమయంలో మట్టిలో కలిపేస్తేనే పోషకాలు కోల్పోకుండా ఉంటాయన్నారు. భూమిలో సేంద్రియ పదార్థం అందుబాటులో ఉన్నప్పుడు రైతులు ఉపయోగించే సుడోమోనాస్ , ట్రైకోడెర్మావిరిడి, పీఎస్‌బీ నేతలో బాగా వృద్ధి చెందుతాయన్నారు. పీఎస్‌బీని వాడి భాస్వరం ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు సుభాషిణి, చైతన్య, రాజశేఖర్, రైతులు ఉన్నారు.

## ల్యాబ్ సేవలు మరింత పెంచేలా దృష్టి పెట్టాలి



**కోవూరు, అక్టోబర్10 ప్రభాత వార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ సేవలను మరింత పెంచఏలా టెక్నీషియన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా టీబీ , ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి వారి పరిధిలో టీబీపై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా దగ్గుకు సంబంధించి స్పుటం పరీక్షను పారదర్శకంగా చేపట్టేలా తగు దృష్టి పెట్టాలన్నారు. టీబీ సోకిన వారికి ప్రతి నెల 500 రూపాయలను ప్రభుత్వం వారి వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. ప్రయోగశాలకు పరీక్షలు నిమిత్తం వచ్చే రోగులకు నాణ్యమైన పరీక్షలు నిర్వహించేలా టెక్నీషియన్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా బీసీజీ వ్యాక్సినేషన్‌పై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ ఇంజక్షన్ వేసుకోవడం వలన వారిలో రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా రానున్న రోజుల్లో ఎటువంటి రోగాలు వారికి దరిచేరే అవకాశం ఉండదన్నారు. జిల్లాలోని 769 ఉప కేంద్రాల పరిధిలో ప్రతి సోమ, గురువారాలు ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఈ బీసీజీ వ్యాక్సినేషన్ వేసేందుకు 689268 మందికి వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు 3.40లక్షల మందికి ఈ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల్లో కూడా ఈ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, తదితరులు ఉన్నారు.

## జాతీయ కార్యవర్గ సభ్యునికి ఘన సన్మానం




**వింజమూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:** ఎపిఆర్ఎస్ఎం జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన ప్రొఫెసర్ వై.వి.రా మిరెడ్డిని గురువారం వింజ మూరులో అపస్ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానిం చారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈనెల 4,5,6 తేదీల్లో జరిగిన అఖిలభారత రాష్ట్రీయ సైకిక్స్ మహాసంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో వింజమూరుకు నివాసి తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వై.వి.రామిరెడ్డిని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని వింజమూరు ఉపాధ్యాయ సంఘ సభ్యులు పేర్కొన్నారు. అపస్ రాష్ట్ర కార్యదర్శి పలుకూరు వెంగయ్య, కందుల మధు, మండ వ ప్రభాకర్, శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి, చలమయ్య, సహచర సభ్యులు పాల్గొన్నారు.

## రేడియం స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాటును పరిశీలించిన డియస్పీ



**ఆత్మకూరు, అక్టోబర్10 ప్రభాతవార్త:** నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై తరచూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకోసం రేడియం స్టిక్కర్‌తో కూడిన డ్రమ్ములను ఏర ఆపటు చేశారు. నెల్లూరుపాళెం సెంటర్‌లో గురువారం ఏర్పాట్లు చేసిన రేడియం స్టిక్కర్ల డ్రమ్స్ ఏర్పాటు ప్రక్రియను ఆత్మకూరు డియస్పీ వేణుగోపాల్ , సిఐ గంగాధర్‌రావ్ , ఎస్ఐ జిలానీలు పరిశీలించారు. ఆత్మకూరు మండలం సరిహద్దునుండి బద్వేల్ సరిహద్దు ప్రాంతం వరకు ఎక్కువసార్లు ప్రమాదాలు జరిగే మొత్తం 7ప్రాంతాలను గుర్తించి వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు డియస్పీ తెలిపారు.

## రతన్ టాటా అందరికీ ఆదర్శం తహాశీల్దార్ బాలకృష్ణ



**ముత్తుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** రతన్ టాటా అందరికీ అదర్శమని ముత్తు కూరు తహాశీల్దార్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం రతన్ టాటా మృతి చెంద డంతో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా సంతాపం సభ ఏర్పా టు చేశారు. రతన్ టాటా దేశనికే గొప్ప పారిశ్రామిక వేత్త అని కొనియాడారు. టాటా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారు ఎనలేని సేవలు అందించారు. విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి రంగాలలో తన ట్రస్ట్ ద్వారా విశిష్ట సేవలు అందించారు. సభలో డిప్యూటీ తహాశీల్దార్ ప్రదీప్, ఆర్‌డిటి శ్రీనివాసులు, సర్వేర్ అనురూప్, విఆర్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం రామాయపట్నంలో సుమారు 65 వేల కోట్ల పెట్టుబడితో దేశ ప్రభుత్వ సంస్థ అయిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి భారీ పరిశ్రమ మంజూరు కావడం హర్షణీయమని కందుకూరు నియోజకవర్గ బీజేపీ యువ నాయకులు పొడపాటి చక్రి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గం, రాష్ట్రంలో ఉపాధి కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎన్డీఏ సర్కారుకి చక్రి ధన్యవాదాలు తెలిపారు. అట్టడుగు వర్గాల వారికే మొదటగా ఆర్థిక పథకాలు అందాలన్న పునాదులతో నిర్మించబడ్డ పార్టీభారతీయ జనతా పార్టీ అని, పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, వైద్యం కొరకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకం, తదితర పథకాల సృష్టికర్త బీజేపీ పార్టీ అని ఈ సందర్భంగా చక్రి గుర్తు చేసుకున్నారు.

## మాచవరం వైఎస్సార్‌సీపీ నాయకుడు రమేష్‌ను పరామర్శించిన బుర్రా



**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మండలంలోని మాచవరం గ్రామం వైఎస్సా ర్‌సీపీ నాయకులు పాటి రమేష్ అమ్మ పాటి నరసమ్మ ఇటీవలే మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ గురు వారం ఆయన గృహానికి వెళ్లి రమేష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు తోకల కొండయ్య తదితరులు ఉన్నారు.

## దుర్గా సప్తసతి పారాయణం తేజో బలం



**సంగం అక్టోబర్ 10 ప్రభాతవార్త** సంగం తిరమనకొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞానపీఠంలో శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా సమృద్ధి పాడి పంటకోసం 45 రోజులు శ్రీలలితారు ద్రయజ్ఞం వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాజరాజేశ్వరానందస్వామి తెలిపారు. భక్తులు శ్రీదుర్గా సప్తసతి స్తోత్ర పారాయణ చేసిన విన్నా అందులోని అమ్మ వారి శక్తివంతమైన భీజాక్షర మంత్రశ్లోకాలు తేజస్సు, ధైర్యం, ఆరోగ్యం, కలిగిస్తాయని స్వామి భక్తులకు తెలి యజేశారు.41 రోజులు పారాయణ లేదా వింటుధ్యానం చేసిన యశోవిజం కలుగుతుందని స్వామి వివరించారు .శరీరంలో 72 వేల నాడులుకు శక్తి పెరిగి అజ్ఞానంతోలగి శక్తిపెరిగి సంకల్ప సిద్ధకలు గుతుందని భక్తులకు వివరించారు.ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి రూపంలో అంకమ్మ



**విడవలూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** గ్రామ దేవతగా శ్రీ అంకమ్మ తల్లికి గురువారం పూజలు నిర్వహించారు. ఏడవ రోజు అమ్మవారికి అభి షేకాలు, అర్చనలు నైవేధ్యాలు సమర్పించారు. రాత్రి పూల అలంకరణ, వివిధ రకాల పూజలు చేయడంతో అమ్మవారు భక్తులకు దుర్గాదేవి రూ పంలో దర్శనమిచ్చారు. మహిళలు ఆలయంకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరి పారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా దువ్వూరు వెంకట శేషారెడ్డి, అనితమ్మ, మడపర్తి రవీంద్ర, జ్యోతి, మేరరామ రాఘవరెడ్డి, అపర్ణమ్మ, మోడం సుబ్రమణ్యం రెడ్డి, కవితలు, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నాగిరి పాల్గొన్నారు.

## పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు



**కందుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** భారత పారిశ్రామిక దిగ్గజం, సామాజిక వేత్త, పద్మవిభూ షణ్ రతన్ టాటా మరణం భారతావనికి తీరని లోటని, ఈ విషయం తమను చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, కందుకూరు నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ రతన్ టాటా లాంటి దయార్ధ హృద యుడు, ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న వ్యాపార దిగ్గజం మరణం భారతదేశానికి తీరని లోటని మాజీ మంత్రి వర్యులు మహీధర్‌రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృ త్వానికి ప్రతీక అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆయన ఎనలేని సేవ లు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని మహీధర్‌రెడ్డి భగవంతుడిని ప్రార్థించారు.

